ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉపాధ్యాయులు కూడా నిరంతరం తమ అభ్యాసం కొనసాగించి, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చారు.

2. ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడా కేంద్రంగా ఆవిర్భవించే దిశగా భారత్ వేగంగా అడుగులు వెస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

3. నేపాల్ లో ఆకస్మిక వరదల్లో ఇంకా 275 మంది భారతీయుల ఆచూకీ తెలియరాలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియచేసింది.

4. చైనా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో పురుషుల డబుల్స్ లో సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి సెమీ ఫైనల్స్ లో మలేషియాకి చెందిన ప్రత్యర్థులతో ఈ రోజు తలపడతారు.

--------------------------------

**REV TEACHERS' DAY**

ఉపాధ్యాయులు కూడా నిరంతరం తమ అభ్యాసం కొనసాగించి, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని వినూత్న బోధనా పద్ధతులను అవలంబించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇచ్చిన సందేశంలో, ఉపాధ్యాయులు తమ మార్గదర్శకత్వం ద్వారా ప్రతిభను పెంపొందించడంలో చైతన్యాన్ని బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్రపతి అన్నారు. అంకితభావం శ్రద్ధగల ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రత్యేక సామర్థ్యాన్ని గుర్తించగలరని, వారిని ప్రేరేపించగలరని

ఉన్నత ప్రమాణాలను సాధించడానికి ప్రోత్సహించగలరని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులలో స్వతంత్ర ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించాలని విచారణ లేదా జిజ్ఞాస స్ఫూర్తిని పెంపొందించాలని కూడా రాష్ట్రపతి ముర్ము ఉపాధ్యాయులను కోరారు. అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరి కృషికీ కృతజ్ఞతలు తెలుపుతూ, దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చే విజ్ఞానవంతమైన తరాలను వారు నిరంతరం తీర్చిదిద్దాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. రాష్ట్రపతి ముర్ము మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళులు అర్పించారు. ప్రసిద్ధ విద్యావేత్త, రచయిత, తత్వవేత్త మాజీ రాష్ట్రపతి అయిన డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాష్ట్రపతి ముర్ము ఈరోజు ఉదయం న్యూఢిల్లీలో 48 మంది పాఠశాల ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఎంపికైన ఈ 48 మంది ఉపాధ్యాయులు 27 రాష్ట్రాలు, ఏడు కేంద్రపాలిత ప్రాంతాలు ఆరు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందినవారు. అలాగే, రాష్ట్రపతి ఉన్నత విద్యా సంస్థలు పాలిటెక్నిక్‌లకు చెందిన 21 మంది ఉపాధ్యాయులు అధ్యాపకులకు కూడా జాతీయ అవార్డులను అందజేస్తారు. ప్రతి అవార్డు గ్రహీత ఆదర్శప్రాయమైన పనితీరును ప్రదర్శించే లఘు చిత్రాలను కూడా ఈ కార్యక్రమంలో ప్రదర్శిస్తారు.

**NSD**

------------------------------

**PM-SRCC ADDRESS**

న్యూఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్‌ఆర్‌సీసీ) శతాబ్ది వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు పాల్గొననున్నారు.. ఢిల్లీ విశ్వవిద్యాలయ పరిధిలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ భారతదేశంలోని అత్యున్నత విద్యా సంస్థలలో ఒకటిగా, వాణిజ్యం, ఆర్థిక శాస్త్రం, మేనేజ్‌మెంట్ రంగాలలో ప్రముఖ అభ్యాస కేంద్రంగా విరాజిల్లుతోంది. ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత సర్ శ్రీరామ్ ద్వారా 1926లో స్థాపించబడిన ఈ కళాశాల, ఒక శతాబ్ద కాలంలో ఎంతోమంది పండితులు, నిపుణులు, పాలనాధికారులు, పారిశ్రామికవేత్తలు, విధానకర్తలు, దేశ నిర్మాణకర్తలను తీర్చిదిద్దింది. తరతరాలను తీర్చిదిద్దడంలో, సమాజం పునాదిని లోపేతం

చేయడంలో ఉపాధ్యాయులు, విద్యావేత్తల అందించిన సేవలను దేశం గౌరవిస్తున్న తరుణంలో ఈ శతాబ్ది వేడుకలు ఉపాధ్యాయ దినోత్సవం రోజున జరుగుతుండటం విశేషం.

**NSD**

------------------------------

**SHAH-PARA ARCHERY**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రపంచ ఆర్చరీ పారా సిరీస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా దేశం వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. అన్ని రకాల క్రీడలకు శిక్షణ ఇవ్వడంతో పాటు, ఆధునిక క్రీడా సౌకర్యాలు పరికరాల తయారీకి భారత్ ప్రధాన కేంద్రంగా మారుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్‌లో భూటాన్, బ్రిటన్, చైనా, బంగ్లాదేశ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇండోనేషియా మరియు అమెరికా సహా మొత్తం 19 దేశాల నుండి క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు.

**S/B-AMIT SHAH**

**NSD**

------------------------------

**HM-GOA VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నుంచి మూడు రోజుల పాటు గోవాలో పర్యటించనున్నారు. హోంమంత్రిత్వ శాఖలోని వివిధ విభాగాలకు చెందిన గోవా సంబంధిత అంశాలపై రేపు అమిత్ షా ఒక సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఆ తర్వాత ఆ రోజు మత్తుపదార్థాల (నార్కోటిక్స్) పై నిర్వహించే విలేకరుల సమావేశంలో ఆయన ప్రసంగించనున్నారు. సాయంత్రం వేళ, 'అటల్ భవన్' వద్ద నూతనంగా నిర్మించిన బీజేపీ రాష్ట్ర కార్యాలయ భవనాన్ని అమిత్ షా ప్రారంభిస్తారు. అలాగే పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశానికి కూడా ఆయన అధ్యక్షత వహిస్తారు. సోమవారం నాడు, కేంద్ర హోంమంత్రి పశ్చిమ జోనల్ కౌన్సిల్ సమావేశంతో పాటు గోవా పోలీసుల ప్రెసిడెంట్స్ కలర్స్ అవార్డు ఉత్సవంలో పాల్గొంటారు.

**NSD**

-------------------------------

**NT. S JAISHANKAR-POLAND**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ వార్సాలో పోలాండ్ అధ్యక్షుడు కరోల్ నావ్రోక్కిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు భారత్-పోలాండ్ వ్యూహాత్మక భాగస్వామ్యం యొక్క సానుకూల గమనంపై చర్చలు జరిపారు. అలాగే ఆయన భారత్-పోలాండ్ పార్లమెంటరీ గ్రూప్ సభ్యులను కలిసి, సమకాలీన భారత్-పోలాండ్ సంబంధాలను బలోపేతం చేయడంపై అభిప్రాయాలను పంచుకున్నారు. అంతకుముందు, జైశంకర్ పోలాండ్ ఉప ప్రధాని విదేశాంగ మంత్రి రడోస్లావ్ సికోర్స్కిని కలిసి, ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక (జాయింట్ యాక్షన్ ప్లాన్) 2024-28 పురోగతిని సమీక్షించారు.

**S/B – JAISHANKAR**

**NSD**

-------------------------------

**NEPAL-INDIAN EVACUEES**

నేపాల్‌లో వరద ప్రభావిత త్రిశూలి బజార్ ప్రాంతం నుండి ఐదేళ్ల బాలుడితో సహా మరో ముగ్గురు భారతీయ పౌరులను రక్షించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది, దీంతో మొత్తం సురక్షితంగా రక్షించబడిన భారతీయుల సంఖ్య 169కి చేరింది. నిన్న న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఇంకా 275 మంది భారతీయ పౌరులు ఆచూకీ తెలియకుండా ఉన్నారని చెప్పారు. 1,907 మంది భారతీయులు చైనా నుండి నేపాల్‌కు సురక్షితంగా చేరుకున్నారని ఆయన తెలిపారు. వాతావరణంలో మార్పుల కారణంగా నేపాల్ లో ఉత్పాతం సంభవించిందని అంతర్జాతీయ సమాజం గుర్తించిందని, ఈ మార్పులు ఎదుర్కొనే ఉమ్మడి బాధ్యత అందరిపై ఉందని భారత్ గురుతిస్తోందని జైస్వాల్ పునరుద్ఘాటించారు.

**S/B – RANDHIR JAISWAL**

**NSD**

-------------------------------

## NTA-NET ADMIT CARDS

ఈ నెల 9 10 తేదీల్లో జరగనున్న యూజీసీ-నెట్ జూన్ 2026 ఇంగ్లీష్, కామర్స్, సోషియాలజీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) అడ్మిట్ కార్డులను విడుదల చేసింది. అభ్యర్థులు తమ లాగిన్ వివరాలను ఉపయోగించి ugcnet.nta.nic.in వెబ్‌సైట్ నుండి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ప్రశ్నాపత్రాలలో పలు లోపాలు ఉన్నాయంటూ వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో, యూజీసీ-నెట్ పరీక్షకు సంబంధించి ఇంగ్లీష్, కామర్స్ సోషియాలజీ అనే మూడు పేపర్లకు రీ-టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. ఇంగ్లీష్ పేపర్ సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు షిఫ్ట్-1 లో జరుగుతుంది, అలాగే కామర్స్ పేపర్ అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు షిఫ్ట్-2 లో నిర్వహించబడుతుంది. సోషియాలజీ పేపర్ సెప్టెంబర్ 10వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు షిఫ్ట్-1 లో జరుగుతుంది.

**NSD**

------------------------------

## UNGA-NEW WORLD MAP

ఆఫ్రికా ఖండం వాస్తవ పరిమాణాన్ని మరింత ఖచ్చితంగా ప్రతిబింబించేలా సాంప్రదాయ ప్రపంచ పటాన్ని మార్చాలని యునైటెడ్ జనరల్ అసెంబ్లీ, ఓటు వేసింది. టోగో దేశం ప్రవేశపెట్టి, ఆఫ్రికన్ యూనియన్ సభ్య దేశాలు బలపరిచిన "కరెక్ట్ ది మ్యాప్" తీర్మానానికి ఫ్రాన్స్ యునైటెడ్ కింగ్‌డమ్‌తో పాటు 164 దేశాల మద్దతు లభించింది. ఈ ఓటింగ్‌లో అమెరికా ఒక్కటే వ్యతిరేకంగా ఓటు వేయగా, ఆరు దేశాలు గైర్హాజరయ్యాయి. 16వ శతాబ్దం నుండి సాధారణ వాడకంలో ఉన్న మెర్కేటర్ మ్యాప్ ఆఫ్రికా ఖండం గ్రీన్లాండ్‌తో సమాన పరిమాణంలో ఉన్నట్లు చూపడంతో తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది, , వాస్తవానికి ఆఫ్రికా గ్రీన్లాండ్ కంటే 14 రెట్లు పెద్దది. దీనివల్ల భూమధ్యరేఖకు సమీపంలో ఉన్న దేశాల అభివృద్ధి అవసరాలు తక్కువగా అంచనా వేస్తున్నారని విమర్శకులు అంటున్నారు.

**NSD**

------------------------------

**TENNIS-US OPEN**

టెన్నిస్‌లో, న్యూయార్క్‌లోని లూయిస్ ఆర్మ్‌స్ట్రాంగ్ స్టేడియంలో ఈరోజు జరిగిన 2026 యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ మూడో రౌండ్ మ్యాచ్‌లో టాప్ సీడ్  రెండుసార్లు డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఉన్న అరినా సబలెంకా 6-3, 6-4 తేడాతో కమిల్లా రఖిమోవాను ఓడించింది. పురుషుల సింగిల్స్‌లో డేనియల్ మెద్వెదేవ్ ఆర్థర్ రిండర్‌క్నెచ్‌ను 6-4, 6-4, 6-4 తేడాతో ఓడించి నాల్గో రౌండ్‌లోకి ప్రవేశించారు.

**NSD**

------------------------------

**BADMINTON-CHINA MASTERS**

బ్యాడ్మింటన్‌లో, షెన్‌జెన్‌లో జరుగుతున్న చైనా మాస్టర్స్ టోర్నమెంట్‌లో ఈరోజు జరిగే పురుషుల డబుల్స్ సెమీఫైనల్‌లో భారతదేశపు స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జంట, మలేషియాకు చెందిన నూర్ మొహాద్ అజ్ిరియన్ అయూబ్  టాన్ వీ కియాంగ్ జోడీతో తలపడనుంది. సింగిల్స్ విభాగంలో పురుషుల క్వార్టర్ ఫైనల్‌లో కిదాంబి శ్రీకాంత్ మహిళల సింగిల్స్‌లో తన్వి శర్మ పరాజయం పాలయ్యారు.

**NSD**

------------------------------

**REV TEACHERS' DAY:** President Droupadi Murmu has called upon teachers and educators to continually update their knowledge, embrace technology, and adopt innovative teaching methods. In her message on the occasion of Teachers' Day today, the President said teachers and educators play a vital role in nurturing talent and strengthening character through their guidance and mentorship. She said, dedicated and caring teachers can recognise the unique potential of students, inspire them, and encourage them to strive for excellence. President Murmu also urged teachers to promote independent thinking and cultivate a spirit of enquiry among students. Expressing gratitude to all dedicated teachers for their

contribution, the President wished that they continue to nurture enlightened generations who will take the nation to greater heights. President Murmu also paid tribute to former President Dr. Sarvepalli Radhakrishnan. She described him as an extraordinary teacher. Teachers' Day is observed every year on 5th of September to mark the birth anniversary of Dr. Radhakrishnan, a renowned educationist, author, philosopher, and former President. The occasion honours the vital role of teachers and educators in nation-building. Teachers transform the lives of students, shape generations, and strengthen the foundations of society. On the occasion, President Murmu will confer the National Teachers' Awards on 48 school teachers in New Delhi this morning. The 48 selected teachers are from 27 States, seven Union Territories, and six Central Government organisations. The President will also present National Awards to 21 teachers and faculty members from higher education institutions and polytechnics. Twelve teachers and faculty members from Central Higher Education Institutions, five from state universities, including three government and two private colleges, and four from polytechnics, including two government and two private polytechnics, have been selected for the awards. Short documentaries showcasing the exemplary work of each awardee will also be screened at the event.

**PM-SRCC ADDRESS:** Prime Minister Narendra Modi will participate in the centenary celebrations of Shri Ram College of Commerce (SRCC) in New Delhi today. Mr Modi will also address the gathering on the occasion.
Shri Ram College of Commerce, part of the University of Delhi, is one of India's premier institutions of higher education. It is a distinguished centre of learning in Commerce, Economics, and Management. Established in 1926 by eminent industrialist and philanthropist Sir Shri Ram, the college has, over the past century, nurtured generations of scholars, professionals, administrators, entrepreneurs, policymakers, and nation-builders. The centenary celebrations coincide with Teachers' Day. This makes the occasion particularly significant as the nation honours the contribution of teachers and educators in shaping generations and strengthening the foundations of society.

**HM-GOA VISIT:** Union Home Minister Amit Shah will be on a three-day

visit to Goa, beginning today. Mr Shah will chair a meeting tomorrow on matters related to Goa across various divisions of the Home Ministry. Later in the day, he is scheduled to address a press conference on narcotics. In the evening, Mr Shah will inaugurate the newly constructed BJP state office building at Atal Bhavan. He will also chair a meeting of the party's State Core Committee. On Monday, the Union Home Minister will attend the Western Zonal Council meeting and the Goa Police President's Colours Award Ceremony.

**NT. S JAISHANKAR-POLAND:** External Affairs Minister Dr. S. Jaishankar today called on Polish President Karol Nawrocki in Warsaw and held discussions on the positive trajectory of the India-Poland Strategic Partnership. He also met members of the India-Poland Parliamentary Group and exchanged views on strengthening contemporary India-Poland relations. Earlier, Jaishankar met Radosław Sikorski, Deputy Prime Minister and Foreign Minister of Poland, to review the progress of the Joint Action Plan 2024–28. Highlighting ongoing conflicts and global challenges related to food, fuel and fertiliser availability, Jaishankar said India and Poland can cooperate in shaping important global debates.

**NEPAL-INDIAN EVACUEES:** The External Affairs Ministry has said, three more Indian nationals including a five-year-old child, have been rescued from the flood-hit Trishuli Bazaar area of Nepal, bringing the total count of Indian evacuees to 169. Sharing broader updates on the safety of Indian nationals while briefing media in New Delhi yesterday, MEA Spokesperson Randhir Jaiswal said, 275 Indian nationals remain missing. He noted that 1,907 Indians have safely crossed over to Nepal from China. Meanwhile, the death toll from the floods in the Himalyan Nation has risen to at least 1,295 after rescue workers recovered more bodies from affected areas.

**NTA-NET ADMIT CARDS:** The National Testing Agency (NTA) has released admit cards for candidates appearing for UGC-NET June 2026 in English, Commerce and Sociology on the 9$^{th}$ and 10$^{th}$ of this month. Candidates can download their admit cards from ugcnet.ta.nic.in using their login credentials. The NTA announced re-test for three papers of the

UGC-NET examination, English, Commerce and Sociology following complaints about several errors in these papers.

**UNGA-NEW WORLD MAP:** The UN General Assembly has voted to replace the traditional world map with one that more accurately reflects the size of Africa. The "Correct the Map" resolution, sponsored by Togo and backed by African Union (AU) members, passed with the support of 164 nations, including France and the UK. The United States was the only nation to vote against it while six countries abstained. The UN vote is non-binding but it will encourage governments and institutions to stop using the traditional Mercator map. The Mercator map, which has been in common use since the 16th Century, has come in for criticism as it shows Africa as similar in size to Greenland, even though it is 14 times larger. Critics say this leads to the development needs and potential for countries near the equator to be minimised.

**TENNIS-US OPEN:** In Tennis, top seed and two-time defending champion Aryna Sabalenka ousted Kamilla Rakhimova, 6-3, 6-4, in a women's singles third-round match in the 2026 US Open at the Louis Armstrong Stadium in New York today. Meanwhile, in Men's Singles, Daniil Medvedev continued his strong form today, beating Arthur Rinderknech 6-4 6-4 6-4 to reach the fourth round as he looks to make a deep run in New York.

**BADMINTON-CHINA MASTERS:** In Badminton, Indian men’s doubles pair Satwiksairaj Rankireddy and Chirag Shetty will take on the Malaysian duo of Nur Mohd Azriyn Ayub and Tan Wee Kiong in the semi-final of the China Masters in Shenzhen today. India’s campaign in the singles events came to an end as Kidambi Srikanth and Tanvi Sharma went down.